# ప్రాజెక్టు పని - 1

## బలం

**ఎనిమిదవ తరగతి విద్యార్థులకు ప్రాజెక్టు పనిగా ఇవ్వదగిన కొన్ని అంశాలు దిగువ తెలియజేయబడినాయి. వీటిలో ఏ ఒక్కటైనా విద్యార్థులు చేయవచ్చును. వారి నివేదిక కనీసం రెండు ఎ4 పేజీలో ఉండేలా వ్రాయమని చెప్పాలి.**

1. నిత్య జీవితంలో వివిధ రకాల పనులను నిర్వర్తించుటకు కండర బలాన్ని ఉపయోగించే 20 సందర్భాల జాబితా తయారు చేయండి. వాటికి సంబంధించిన ఛాయాచిత్రాలను సేకరించండి.
2. ఏరడం, పిండడం, మెలి త్రిప్పడం, సాగదీయడం, పైకెత్తడం మరియు పీల్చడం వంటి పనులలో నెట్టుట లేదా లాగుటను లేదా రెండింటినీ ప్రతిబింబించే విధంగా ప్రతి పనిలో 20 చొప్పున ఉదాహరణలు వ్రాయండి.
3. ప్రయోగింపబడిన బలం వస్తువు యొక్క ఆకారంలో తాత్కాలికమైన లేదా శాశ్వతమైన మార్పును తీసుకు వచ్చే సందర్భాలను జాబితాగా తయారు చేయండి.
4. స్పర్శ బలాలను మరియు క్షేత్ర బలాలను వివరించే చిత్రాలను వార్తా పత్రికలు, అంతర్జాలం, మ్యాగజైన్స్ మొదలైన వాటి నుండి సేకరించండి. నివేదిక తయారు చేయండి.
5. అయస్కాంత బలరేఖలను చూపే పటాలను గీయండి. (ఒక దండయస్కాంతాన్ని తీసికొని దానిపై తెల్లని కాగితాన్ని పరచాలి. కాగితంపై ఇనుప రజనును నెమ్మదిగా చల్లాలి. కాగితాన్ని నెమ్మదిగా తట్టాలి. అయస్కాంత బలరేఖలు ఏర్పడతాయి. ఇదే విధంగా అయస్కాంతం యొక్క దిశను మార్చి ఉంచి మరలా మరలా చేయాలి.)
6. నిజ జీవితం లో స్థావర విద్యుత్ బలాలకు సంబంధించి వాటిని ఎక్కడెక్కడ గమనిస్తాము ? ఏ విధంగా అది స్థావర విద్యుత్ బలము ? వంటి అంశాలతో ఒక నివేదికను తయారు చేయండి.

NAGA MURTHY- 9441786635
Contact at : nagamurthysir@gmail.com
Visit at : ignitephysics.weebly.com

IGNITE PHYSICS * THINK BETTER * ignitephysics.weebly.com